“ఎవరైతే అల్లాహ్ యొక్క వాక్కును సర్వోన్నతం చేయడానికి పోరాడుతాడో అతడు అల్లాహ్ యొక్క మార్గములో ఉన్నవాడు.”

అబూ మూసా అల్ అషఅరీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “ఒకసారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను “శౌర్యపరాక్రమాలతో పోరాడేవాడు, జాత్యభిమానము తో పోరాడేవాడు మరియు ప్రదర్శనాబుధ్ధితో పోరాడేవాడు – వీరిలో ఎవరు అల్లాహ్ మార్గములో ఉన్నవాడు?’ అని ప్రశ్నించడం జరిగింది. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు:
“ఎవరైతే అల్లాహ్ యొక్క వాక్కును సర్వోన్నతం చేయడానికి పోరాడుతాడో అతడు అల్లాహ్ యొక్క మార్గములో ఉన్నవాడు.” [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను యోధుల విభిన్న లక్ష్యాలకు సంబంధించి ప్రశ్నించడం జరిగింది – (ప్రజల ముందు) శౌర్యపరాక్రమాలు గలవానిగా పోరాడేవాడు, తన జాతి జనుల కొరకు ఉన్మాదిలాగా పోరాడే వాడు, మరియు ప్రజల దృష్ఠిలో అల్లాహ్ మార్గములో పోరాడేవానిగా గుర్తింపు పొందుటకు లేక అటువంటి ఇతర విషయాన్ని ఆశించి పోరాడే వాడు – వీరిలో ఎవరు అల్లాహ్ మార్గములో ఉన్నవాడు? అని. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – “అల్లాహ్ మార్గములో పోరాడే యోధుడు ఎవరంటే: ఎవరైతే అల్లాహ్ యొక్క వాక్కును సర్వోన్నతం చేయుటకు పోరాడుతాడో అతడు” అని తెలియజేసారు.

https://sunnah.global/hadeeth/te/show/2969